MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
(UGC-AUTONOMOUS)

# NEWSLETTER

*Mechanical Engineering Department*

**January – March 2023**

## About the Department

The Department of Mechanical Engineering was established in the year 1998. The course offers a deep insight into the discipline and enables promising engineers to acquire skills required to succeed both individually as well as in Industry. Keeping in view of the technological advancement, the department is fortified by the most qualified and experienced faculty. The department is well equipped with modern laboratories.

The Department has obtained UGC-Autonomous Status in the year 2014 and is running the programmes successfully meeting all the requirements. The College Academic Council, Board of Studies of the department strive to provide quality education and most advanced curriculum and syllabus to make the students industry ready and excel in the contemporary business world.

The Department offers 4 years B.Tech programme and 2 years M.Tech programme with the specialization in Advanced Manufacturing Systems.

The B.Tech. Programme under Department of Mechanical Engineering was Accredited by the National Board of Accreditation (NBA) of All India Council for Technical Education (AICTE).

## Vision

*"To be a Centre of Excellence in the field of Mechanical Engineering to generate Quality Human Resource who can contribute constructively to the Technological and Socio-economic Development of the Nation."*

## Missions

i) To provide globally competent Mechanical Engineers through Experienced and Committed Faculty.
ii) To nurture graduates with scientific temperament, rational thinking and Humanistic approach for excelling in their Career.
iii) To promote Excellence in teaching and research through collaborative activities.



## Goals

- To maintain a high standard of mechanical engineering education through outstanding teaching innovative curriculum and research training that reflect the changing needs of society.
- To attract highly motivated students with enthusiasm, attitude and interest in Mechanical Engineering.
- To pursue excellence in research and technology transfer.
- To increase the public awareness of departmental activities and the Mechanical Engineering profession.

**Editor: Dhrubajit Sarma**

## A. Faculty Development Program Attended

1. **Dr. Suresh kannan. V** attended a 5 days FDP on "Prospects of Research towards Innovation Development in HEIs" held from 09.01.2023 to 13.01.2023.
2. **Dr. S. Baskaran** attended a FDP on "Data Analytics and Visualization" held from 23.01.2023 to 28.01.2023
3. **Dr. Anantha Raman L.** attended a FDP on "Data Analytics and Visualization" held from 23.01.2023 to 28.01.2023
4. **Dr. Anantha Raman L.** attended a FDP on "Universal Human Values I" held from 30.01.2023 to 03.02.2023
5. **Mr. S Manoj Kumar** attended a FDP on "Inculcating Universal Human Values in Technical Education" held from 30.01.2023 to 03.02.2023
6. **Dr. Baskaran S.** attended a FDP on "Universal Human Value-II" held from 13.02.2023 to 18.02.2023
7. **Dr. Manish Sharma** attended a FDP on "Blooms Taxonomy in Teaching and Learning" held on 16.02.2023.
8. **Dr. S. Baskaran** attended a FDP on "Waste to Energy Conversion" held online for duration of 8 weeks (Jan – March 2023)
9. **Mr. S Manoj Kumar** attended a FDP on "Fundamental of Welding Science and Technology" held online for duration of 8 weeks (Jan – March 2023)
10. **Dr. Sivaiah P.** attended a FDP on "Introduction to machining and machining fluids" held online for duration of 8 weeks (Jan – March 2023).
11. **Mr. Raghavendra H** attended a FDP on "Fundamental of Welding Science and Technology" held online for duration of 8 weeks (Jan – March 2023).

## B. Papers Published

1. **Ms. Amruta Panda** published an article titled "Erosion and Wear Analysis of Fly ash filled GFRP Composite" on Materials Today (https://doi.org/10.1016/j.matpr.2023.01.140) on 01.01.2023
2. **Mr. S. Manoj Kumar** published an article titled "Mechanical, Dielectric and Thermal Stability of Silicon Oxynitride Nanoparticle Dispersed Tamarind Fiber Reinforced Epoxy Biocomposite" on Silicon (https://doi.org/10.1007/s12633-023-02320-x) on Feb 2023.
3. **Dr. Satyajit Pattanayak** published an article titled "Investigation of kinetic triplets and thermodynamic parameters of different species of bamboobiomass from North-East" on International Journal of Chemical Kinetics (https://doi.org/10.1002/kin.21639) on March 2023.

4. **Dr. P. Sivaiah** published an article titled "Investigation on turning process performance during machining of 15-5PH stainless steel material with eco-friendly machining technique" on Materials Today: Proceedings (https://doi.org/10.1016/j.matpr.2023.03.303) on March 2023.
5. **Dr. P. Sivaiah** published an article titled "Selection of best WEDM process parameters using grey relational analysis method" on Materials Today: Proceedings (https://doi.org/10.1016/j.matpr.2023.03.443) on March 2023.
6. **Mr. Jagannath Pattar** published an article titled "A Study On Impact Of Mobile Marketing Strategies On Bank" on Eur. Chem. Bull. 2023 (doi: 10.48047/ecb/2023.12.si8.006.) on March 2023.

## C. Events Organized

1. **Dr. Manish Sharma** coordinated a three day on campus skill development programs (hand on workshop) on "**Industrial drone making and piloting**" organized by the department of mechanical engineering, MITS in collaboration with ISTE MITS Chapter from 19.01.2023 to 21.01.2023

## D. Workshop

1. **Dr. Sivaiah P.** had participated in the workshop on "Outcome-Based Education" organized by NIT Warangal on from 03.02.2023 to 07.02.2023.

## E. Book/ Book Chapter Published

1. **Dr. P. Sivaiah** published one chapter titled "Sustainable Manufacturing Strategies in Machining" in the book "Sustainable Manufacturing Processes" published by "Academic Press" ISBN No: 978-0- 323- 99990 -8 on Jan 2023
2. **Dr. L Anantharaman** published one book titled "Competitive Manufacturing" published by "Cosmas Scientific Publications" ISBN No: 978- 81- 95678 0-6-8 on Feb 2023
3. **Dr. L Anantharaman** published one book titled "Thermodynamics Field Formulation And Turbulent Modeling" published by "Cosmas Scientific Publications" ISBN No: 978-81- 96233 2-7-3 on Feb 2023

## F. Journal Paper Review

1. **Dr. Anantha Raman L.** has acted as reviewer for the journal “Sustainable Energy Technologies and Assessments (Elsevier)” for the 2022-23 year.
2. **Dr. Anantha Raman L.** has acted as reviewer for the journal “Renewable Energy Focus (Elsevier)” for the 2022-23 year.
3. **Dr. Suresh Kannan. V** acted as reviewer for a manuscript titled "Library Resource Integration and Classification Optimization Based on association Data Algorithm" which has been submitted to the journal "Computer Systems Science and Engineering (ISSN:0267-6192)" Tech Science Press on 02.01.2023
4. **Dr. Manish Sharma** acted as a reviewer for journal "Australian Journal of Mechanical Engineering" (Manuscript no. TMEC-2022-0268) on 07.01.2023.
5. **Dr. Bageerathan T.** reviewed a manuscript entitled "Numerical comparison of the performance of mesh and simple baffles in controlling the sloshing phenomenon” (Manuscript no. SAOS.3133) on 1-02-2023.

## G. Achievements

1. **Mr. Jagannath Pattar** received patent grant for **“AUTOMATED JOINT PAIN RELIEF CHAIR**” on 30/03/2023 the patent office of government of India

## H. NPTEL Course

1. **Dr. S. Baskaran** completed eight weeks (3 credits) NPTEL course on “Waste to Energy Conversion” through SWAYAM NPTEL program during Jan-Mar 2023 (8 weeks)
2. **Mr. S Manoj Kumar** completed eight weeks (3 credits) NPTEL course on “Fundamental of Welding Science and Technology” through SWAYAM NPTEL program during Jan-Mar 2023 (8 weeks)
3. **Dr. Sivaiah P.** completed eight weeks (3 credits) NPTEL course on “Introduction to machining and machining fluids” through SWAYAM NPTEL program during Jan-Mar 2023 (8 weeks)
4. **Mr. Raghavendra H** completed eight weeks (3 credits) NPTEL course on “Fundamental of Welding Science and Technology” through SWAYAM NPTEL program during Jan-Mar 2023 (8 weeks)

# I. Newspaper Clips

ఈనాడు
epaper.eenadu.net

## భవనం... నిర్మాణం ఇక ఆధునికం

**సోలార్ ఆపరేటెడ్ సేవింగ్ యంత్రం ● ఇంజినీరింగ్ విద్యార్థుల అద్భుత సృష్టి**

**మదనపల్లె విద్య, మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే :** ఇసుక జల్లెడ పట్టాలంటే ఎంతో శ్రమతో కూడుకున్న పని. దీని కోసం శ్రామిక శక్తిని వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఒక జల్లెడతో ఇసుక నుంచి రాళ్లను వేరు చేయాలంటే కనీసం ముగ్గురు మనుషులు పనిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం హౌసింగ్ నిర్మాణాలు జరుగుతున్న నేపథ్యంలో కూలీలు దొరకడం కష్టం అవుతోంది. దీనికి తోడు ఒక్క మగ కూలీకి రోజుకు రూ.600 నుంచి రూ.700 వరకు చెల్లించాల్సి వస్తోంది. అలాగే ఆడ కూలీలకు రూ.500 ఇవ్వాల్సి ఉంటుంది. ముగ్గురు కూలీలను పెట్టుకున్నా ఒకటి లేదా రెండు ట్రాక్టర్ల లోడ్ల ఇసుకను మాత్రమే జల్లెడ పడుతుంటారు. దీని వల్ల పనులు ఆలస్యం కావడంతో పాటు ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ సమస్యలకు చెక్ పెట్టాలని మిట్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ప్రాజెక్టు వర్కులో భాగంగా గైడ్ అధ్యాపకులు ముప్పా లక్ష్మణరావు సూచనలతో సోలార్ ఆపరేటెడ్ సేవింగ్ యంత్రాన్ని తయారు చేసి అందరి చేత ప్రశంసలు అందుకున్నారు.

### ఏవిధంగా తయారు చేశారంటే...

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వినయ్ కుమార్, షారిక్, వెంకట సాయి ప్రవీణ్, విశ్వనాథ్‌లు బృందంగా ఏర్పడి గైడ్ అధ్యాపకులు లక్ష్మణరావు, రాహుల్ సింగ్‌ల సహకారంతో యంత్రాన్ని తయారు చేయడం మొదలు పెట్టారు. ఇందులో ఇసుకను జల్లు పట్టే జల్లెడ, సోలార్ ఆపరేటెడ్ సిస్టం బ్యాటరీ, 12 వోల్టుల బ్యాటరీ, క్రాంక్ లివర్ మెకానిజమ్‌ను వినియోగించారు. జెల్లెడకు సోలార్ ఆపరేటెడ్ సిస్టం బ్యాటరీని అమర్చి దానికి క్రాంక్ లివర్ అనుసంధానం చేయడం జరిగింది. దీని ద్వారా ఎండలో ఉంచిన కొంత సేపటికే బ్యాటరీ ఛార్జి అయ్యి క్రాంక్ లివర్ సాయంతో జల్లెడ వెనక, ముందుకు కదులుతుంది. దీనిపై ఇసుక వేయడం వల్ల సన్నటి ఇసుక ఒక వైపు, రాళ్లు మరో వైపు పడిపోయే విధంగా తయారు చేశారు. అలాగే జల్లెడలు మార్చుకోవడం వల్ల సెనగలు, వేరుసెనగ, చిరుదాన్యాలు, ఇతర ధాన్యాల నుంచి చెత్తను పక్కకు తొలగించేందుకు ఈ యంత్రం ఎంతగానో ఉపయోగపడేలా తయారు చేశారు.



సోలార్ ఆపరేటెడ్ సేవింగ్ యంత్రంతో ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు

### యంత్రం ఉపయోగమిది

విద్యార్థులు తయారు చేసిన యంత్రం ప్రస్తుతం నిర్మాణ రంగానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే పంట కోసిన సమయంలో ఈ యంత్ర సాయంతో ధాన్యాన్ని జల్లెడ పట్టుకోవచ్చు. ఇటు రైతులతో పాటు భవన నిర్మాణ కార్మికులకు ఈ సోలార్ ఆపరేటెడ్ సేవింగ్ యంత్రం ఉపయోగపడుతుంది. దీనికి విద్యుత్తు అవసరం ఉండదు, సూర్యరశ్మిని సోలార్ పలకలు గ్రహించి దాన్ని విద్యుత్తుగా మార్పు చేసి బ్యాటరీకి పంపడం వల్ల బ్యాటరీలో విద్యుత్తు ఆదా అవుతుంది. రైతులు, భవన నిర్మాణ కార్మికులు దీనిని వినియోగించుకుని సత్వరం పనులు పూర్తి చేసుకోవచ్చు. దీన్ని రూ.3 వేలు ఖర్చు చేసి తయారు చేశామని దీన్ని పెటెంట్ కోసం పంపుతున్నట్లు అధ్యాపకులు, విద్యార్థులు తెలిపారు.

(c) eenadu

Date : 11/01/2023 EditionName : ANDHRA PRADESH( ANNAMAYYA ) PageNo :

ఆంధ్రప్రభ

## మిట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



అభినందిస్తున్న మిట్స్ కళాశాల యాజమాన్యం

**అన్నమయ్య జిల్లా ప్రతినిధి , జనవరి 14 (ప్రభా న్యూస్ ):** మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు బి.టెక్ మూడవ సంవత్సరము మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. కడప లోని కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగిన జాతీయ స్థాయీ టెక్నికల్ ఫెస్ట్ లో కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతులు పొందినట్లు ఆయన అన్నారు. మూడవ సంవత్సరము చదువుతున్న ఆర్. మణికంఠ, సందీప్ కుమార్, మణి తేజ మరియు షేక్ సమీర్ లు క్రాంక్ లీవెర్ మెకానిజం తో బహుళ ప్రయోజన స్ప్రే పరికరం కు ఈ బహుమతులు లభించిందని ఆయన అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను మరియు 2 వేలు క్యాష్ ప్రైజ్ ను అందజేశారని ఆయన అన్నారు. దేశం నలుమూలల నుంచి ఎంతో మంది పోటీపడిన ఈ పోటీలలో ప్రతిభకనపరిచిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ముప్పా లక్ష్మణ రావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేసారు..

Date: 15/01/2023, Edition: Kadapa, Page: 8
Source : https://epaper.prabhanews.com/

## జాతీయ స్థాయీ టెక్నికల్ ఫెస్ట్ లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ మూడవ సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కడపలోని కె.ఎస్.ఆర్.ఏం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ లో కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతులు పొందినట్లు ఆయన అన్నారు.మూడవ సంవత్సరము చదువుతున్న ఆర్.మణికంఠ,సందీప్ కుమార్,మణి తేజ మరియు షేక్ సమీర్ లు క్రాంక్ లీవెర్ మెకానిజంతో బహుళ ప్రయోజన స్ప్రే పరికరానికి ఈ బహుమతులు లభించిందని ఆయన అన్నారు.గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను మరియు రూ.2 వేలు నగదు బహుమతిని అందజేశారని ఆయన అన్నారు.దేశం నలుమూలల నుంచి ఎంతో మంది



పోటీపడిన ఈ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ముప్పా లక్ష్మణ రావు,అధ్యాపకులు , విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ABN ఆంధ్రజ్యోతి

## జాతీయ స్థాయిలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ యువరాజ్

కురబలకోట, జనవరి 26: మండలంలోని అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీ రింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సి.యువరాజ్ పేర్కొన్నారు. కళాశాలలో మెకానికల్ తృతీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు మణికంఠ, సందీప్‌కుమార్, మణితేజ, సమీర్‌లు కడప కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి టెక్నో ఫెస్ట్‌లో పాల్గొన్నారు వ్యవసాయరంగంలో ఉపయోగపడే బహుళ ప్రయోజన స్ప్రే పరికరంను జాతీయస్థాయి పోటీలలో ప్రదర్శించగా జాతీయస్థాయిలో ప్రథమ బహుమతిని రూ.2వేల నగదు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఈడీ కీర్తి, ప్రిన్సిపాల్ విభాగాధిపతి లక్ష్మణరావు అభినందించారు.

Date: 15/01/2023, Edition: ANNAMAYYA(ANNAMAYYA DISTRICT RAYACHOTY), Page: 10
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

ఈనాడు-చెన్నై


అగ్నీశ్వర్ జయప్రకాశ్



దేశ చరిత్రలో గతేడాది ఒక ముందడుగు పడింది. వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు 'కిసాన్ డ్రోన్'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 100 మంది రైతులకు ప్రయోగాత్మకంగా డ్రోన్‌లను అందించారు. ఆ అధునాతన డ్రోన్‌లను తయారుచేసింది.. చెన్నైకి చెందిన అంకురం 'గరుడ ఏరోస్పేస్'. ఇప్పుడా సంస్థ ఒక్క వ్యవసాయంలోనే కాదు, రక్షణ రంగంలోనూ డ్రోన్ తయారీలో రికార్డు సాధించే దిశగా అడుగులు వేసింది.

# రైతులకు, రక్షణకు.. డ్రోన్లు

ఒక డ్రోన్ తయారవ్వాలంటే బ్యాటరీ మోటారుతో పాటు 75 రకాల వస్తువులు అవసరమవుతాయి. వీటిలో చాలా వరకు చైనా, ఇతర దేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నారు. దీన్నే ఓ సవాల్‌గా తీసుకుందీ స్టార్టప్. తొలిగా 75 శాతం స్వదేశీ పరికరాలు, వస్తువులతో ఉత్పత్తి చేపట్టనుంది. ఆ తర్వాత 100 శాతం ఈ దిశగా సాగేలా ప్రణాళికను ప్రకటించింది. పెట్టుబడులూ వరుసకట్టాయి. ఇప్పటివరకు 250 మిలియన్ డాలర్ల(దాదాపు రూ.2050 కోట్లు) నిధులు సమకూరాయి. ఈ ఉత్సాహంతో డ్రోన్ల తయారీని మొదలుపెట్టింది. స్వదేశీ వస్తువులనే వాడేందుకు దేశవ్యాప్తంగా 120 ప్రముఖ సంస్థలతో చేతులు కలిపింది.

## 25,000 డ్రోన్లు..

రానున్న ఏడాది కాలంలోనే 25,000 స్వదేశీ డ్రోన్లను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తర్వాతి రెండేళ్లలో ఈ సంఖ్య లక్షకు చేరనుంది. ప్రధానంగా వ్యవసాయం, ఆ తర్వాత ఇతరత్రా రంగాల్లోనూ మరింతగా విస్తరించడానికి ఈ సంస్థ ఏర్పాట్లు చేసుకుంటోంది. పంట దిగుబడులు పెరిగేలా, నష్టాల్ని నివారించేలా, అత్యాధునిక పద్ధతుల్ని వ్యవసాయంలో ప్రవేశపెట్టడమే లక్ష్యంగా వీటిని తయారుచేస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు సైతం ఆసక్తి చూపడంతో.. వారికి కూడా 'కిసాన్ డ్రోన్' పథకంలో భాగంగానే అందిస్తున్నారు. వీరు వ్యవసాయ వృద్ధికి చేస్తున్న కృషికిగానూ కేంద్ర ప్రభుత్వం ఈ డ్రోన్ల తయారీపై తొలిసారిగా ప్రత్యేక రాయితీ ప్రకటించింది.




## రక్షణ.. రవాణా..

✦ డ్రోన్ల వినియోగాన్ని 'గరుడ' సంస్థ వినూత్నంగా ముందుకు తీసుకెళ్తోంది. దేశ రక్షణరంగానికి పనికొచ్చేలా తయారుచేస్తోంది. తాజాగా బెంగళూరులో జరిగిన ఎయిర్‌షోలో 'సూరజ్' పేరుతో భారీ డ్రోన్‌ను ఆవిష్కరించారు. అత్యాధునిక లైడార్ (లైట్ డిటెక్షన్ అండ్ రేంజింగ్) సెన్సార్లు, కెమేరాలతో ఉన్న ఈ డ్రోన్ 3,000 అడుగుల ఎత్తుకు వెళ్లి ఏకంగా 12 గంటలపాటు పర్యవేక్షించగలదని అంటున్నారు. ఈ క్రమంలో మరో ప్రయోగానికీ ఈ సంస్థ సాహసం చేసింది. తుర్కియేలో భారీ భూకంపం సంభవించినప్పుడు అక్కడికెళ్లిన ఎన్డీఆర్ఎఫ్ బలగాల సూచన మేరకు రెండు డ్రోన్లను అక్కడికి పంపింది. రక్షణ చర్యలు వేగంగా జరగడానికి ఇవెంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు.

✦ బయో మెడికల్ ఉత్పత్తుల్ని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి అత్యవసరంగా తరలించేందుకు ఈ స్టార్టప్ 'సంజీవిని డ్రోన్' పేరుతో మరో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బెంగళూరు కేంద్రంగా ఉన్న నారాయణ హెల్త్‌సిటీ, హెచ్ఎస్ఆర్ లేఅవుట్‌లో వీటిని ఏర్పాటు చేశారు. ఏడాదిలో 21 ఆసుపత్రుల్లో ఈ సేవల్ని విస్తృతం చేయాలని అనుకుంటున్నారు. కరోనా తీవ్రంగా ఉన్న రోజుల్లోనూ మందులు సరఫరా చేసేందుకూ 26 నగరాల్లో వీటిని ప్రయోగాత్మకంగా వాడారు. తుపాను సమయాల్లోనూ రక్షణ చర్యల్లో వీరికి చెందిన పలు డ్రోన్లు పాల్గొన్నాయి.

## ఈత నుంచి మొదలుపెట్టి...

గరుడ ఏరోస్పేస్ వ్యవస్థాపకుడు, సీఈఓ అగ్నీశ్వర్ జయప్రకాష్ అంతర్జాతీయ స్విమ్మర్‌గా సుపరిచితుడు. పలు రికార్డులు సృష్టించిన ఈయన.. చెన్నైలోని అగ్ని కాలేజీ ఆఫ్ టెక్నాలజీ సంస్థను నిర్వహించేవారు. దీన్నుంచి ఆయన హయాంలో 300 మహిళా స్టార్టప్‌లు వెలుగులోకి వచ్చాయి. అగ్ని ఫౌండేషన్ ద్వారా తమిళనాడులో బలహీనవర్గాలకు సాయం చేయడం, ప్రాజెక్ట్ ఫ్రీడం పేరుతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య చేరువయ్యేలా చేస్తున్నారు. సాంకేతికత వైపు దృష్టి మళ్లి 2016లో గరుడ ఏరోస్పేస్ స్టార్టప్ తెచ్చారు. 2030 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగానే దీన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. స్టార్ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోని ప్రచారకర్తగా ఉన్నారు.

Date : 23/04/2023 EditionName : GREATER HYDERABAD PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# జాతీయ స్థాయిలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, మార్చి 19: మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సి.యువరాజ్ పేర్కొన్నారు. కళాశాలలో మెకానికల్ ద్వితీయ, తృతీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు కలికిరి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి సింపోజియం పాల్గొన్నారు. కాగా విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్, జనరల్ క్విజ్, షార్ట్ ఫిలిం పోటీలలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనకు జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ఆర్ట్ పోటీలలో ద్వితీయ బహుమతులను సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో ప్రశంసాపత్రాలను అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి, ప్రిన్సిపాల్ యువరాజ్, విభాగాధిపతి ముప్పా లక్ష్మణరావు తదితరులు అభినందించారు.


జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

Date: 20/03/2023, Edition: ANNAMAYYA(ANNAMAYYA DISTRICT RAYACHOTY), Page: 9
Source : https://epaper.andhrajyothy.com